# అత్యధిక సభ్యత్వ నమోదు కావాలి

## బీజేపీ పార్టీ జిల్లా సభ్యత్వ నమోదు జిల్లా కన్వీనర్ పానిశెట్టి వెంకటేశ్వర్లు

**సుజాతనగర్, అక్టోబర్22(కెరటం ప్రతినిధి)**

సభ్యత్వ నమోదు -2024 కార్యక్రమం లో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ మండల కేంద్రంలో సుజాత నగర్ మండల అధ్యక్షులు భూక్యా రాజేష్ ఆధ్వర్యంలో సుజాత నగర్‌లో పత్తి రైతులు, వ్యాపార సముదాయాల వద్దకు వెళ్లి బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సభ్యత్వ నమోదు జిల్లా కన్వీనర్ పొనిశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఈ దేశ ప్రజలు మోడీ నాయకత్వాన్ని బలంగా కోరుకుంటున్నారు. కాబట్టి ప్రతి పక్షాలు ఎన్ని అబద్దపు ప్రచారాలు చేసిన ప్రజలు మోడీని మూడోవ సారి ప్రధాన మంత్రిని చేసినారు అని అన్నారు. అదేవిధంగా ఈ దేశ ప్రజల అభివృద్ధి, భద్రతే ముఖ్యం అని పనిచేసే ఏకైక పార్టీ బీజేపీ అని ప్రజలు గుర్తించి ప్రపంచంలోనే అత్యధిక సభ్యత్వం తీసుకున్నారు, అని ఇప్పుడు కూడ బీజేపీ





సభ్యత్వ రికార్డును మళ్లి బీజేపీ పార్టీనే బ్రేక్ చేస్తుందని అన్నారు. అత్యంత సామాన్యులు కూడ బీజేపీ పార్టీలో జాతీయ అధ్యక్షులు, ప్రధానులు ముఖ్యమంత్రులు, కేంద్ర మంత్రులు, రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ప్రజా ప్రతినిధులను చేసే పార్టీ బీజేపీ అని అన్నారు, ఎటువంటి తారతమ్యాలు లేకుండా కష్టపడి పనిచేసే వారికీ విలువ ఇచ్చే ఏకైక పార్టీ బీజేపీ అని అందుకే ప్రజలు స్వచ్ఛందంగా బీజేపీ పార్టీ సభ్యత్వాలు తీసుకుంటున్నారని అన్నారు. మిగిలిన రాజకీయ పార్టీల్లా సభ్యత్వం చేసుకుంటే ఇన్సూరెన్స్ ఉంటుంది లేక ఇతర లాభాలు ఉంటాయి అని ప్రజలకు ఆశ చూపి సభ్యత్వాలు చేసే పార్టీ బీజేపీ కాదని, ఈ దేశ వ్యాప్తంగా ఎటువంటి అసమానతలు లేకుండా అన్ని రాష్ట్రాలను అభివృద్ధి చేస్తున్న మోడీ పని తీరు బీజేపీ పార్టీ నిర్మాణాత్మకమైన సిద్ధాంతాలు ప్రజలకు చెప్పి సభ్యత్వాలు చేసే పార్టీ బీజేపీ అని అన్నారు. కేవలం ఈ దేశ ప్రజల కోసం వారి అభివృద్ధి కోసం వారి వ్యక్తి గత జీవితాలు త్యాగం చేసి పని చేస్తున్న ఎందరో మహనీయులు ఉన్న పార్టీ కేవలం బీజేపీ అని, అందుకే ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా బీజేపీ పార్టీ స్వభ్యత్వం తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ లక్ష్మీదేవి పల్లి మండల అధ్యక్షులు మాలోత్ గాంధీ, గిరిజన మోర్చ జిల్లా కార్యదర్శి మాలోత్ ప్రశాంత్ నాయక్, కుందూరు లక్ష్మీనారాయణ రెడ్డి, మలోత్ మోహన్, భూక్యా బాలు, తేజవట్ విజయ్, గణేష్, నరేష్, హర్షవర్ధన్, శ్రీను, శంకర్, బిక్కులాల్, రెడ్డి, బలరాం తదితరులు పాల్గొన్నారు.






## ఓమన్ రాయబారి బీటీఆర్ గ్రీన్స్ ఎంఏకే ప్రాజెక్టుల సందర్శన

**హైదరాబాద్, అక్టోబర్22(కెరటం ప్రతినిధి)**

భారత్‌లోని ఓమన్ రాయబారి హెచ్ఈ ఇస్సా అబ్దుల్లా సాలెహ్ అల్ షిబానీ ఈరోజు బీటీఆర్ గ్రీన్స్ ఎంఏకే ప్రాజెక్టులను సందర్శించారు. ఓమన్ రాయబారి హెచ్ఈ ఇస్సా అబ్దుల్లా సాలెహ్ అల్ షిబానీ ప్రతినిధి బృందం హైదరాబాద్‌లోని కజకస్తాన్ గౌరవ కాన్సుల్ హెచ్ఈ డాక్టర్ నవాబ్ మీర్ నాసిర్ అలీ ఖాన్ ఆధ్వర్యంలో బీటీఆర్ గ్రీన్స్ ఎంఏకే ప్రాజెక్టుల అధికారుల మధ్య చర్చలు జరిగాయి. ఈ చర్చలలో సస్టైనబిలిటీ, స్థిరత్వం, సాంకేతికత, ఖర్చు, ఎడారి పరిస్థితుల్లో వుడ్ నిర్మాణాల నిర్వహణ వంటి అంశాలపై దృష్టి సారించారు. వినూత్నమైన కెనేడియన్ వుడ్ విల్లా ప్రాజెక్టులు ఆయన్ను విపరీతంగా ఆకట్టుకున్నాయి. ఈ విధానాన్ని తమ దేశంలో కూడా అమలు చేయాలని కోరారు. ఓమన్‌లో ఇంటిగ్రేటెడ్ హౌసింగ్ ప్రాజెక్టులను అభివృద్ధి చేయడానికి సంయుక్త సహకారం కోసం ఉన్న అవకాశాలను ఈ చర్చలలో పరిశీలించారు. వీరిద్దరూ సస్టైనబుల్ డెవలప్మెంట్ చర్యల ద్వారా ద్వైపాక్షిక సంబంధాలను మెరుగుపరచాలని ప్రత్యేకంగా ప్రస్తావించారు. నవాబ్ మీర్ నాసిర్ అలీ ఖాన్ను ఓమన్‌కు ఆహ్వానించారు.

కెనేడియన్ వుడ్ విల్లా ప్రాజెక్టును బ్రిటిష్ కొలంబియా ప్రభుత్వానికి చెందిన క్రౌన్ కార్పొరేషన్ కెనేడియన్ వుడ్స్ సహకారంతో అభివృద్ధి చేశారు. పర్యావరణానికి అనుకూలమైన ఈ విల్లా అత్యాధునిక సాంకేతికతతో కూడిన సస్టైనబుల్ నిర్మాణ పద్ధతులను ప్రతిబింబిస్తుంది. ఈ విల్లా పర్యావరణ హిత నిర్మాణ విధానాలను అవలంబించింది. ఈ సందర్భంగా విందు ఏర్పాటు చేశారు. ఈ విందులో రాజ్యసభ సభ్యులు అయోధ్య రాంరెడ్డి, హైదరాబాద్ మెట్రో రైల్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్వీఎస్ రెడ్డి, సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (ఎస్సీసీఎల్) ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ ఎన్ బలరామ్ తదితరులు పాల్గొన్నారు.



### కొత్తగూడెం సిఈఆర్ క్లబ్ నందు

## ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం

**కొత్తగూడెం, అక్టోబర్22(కెరటం ప్రతినిధి)**



సింగరేణి సేవాసమితి అన్ని ఏరియాలలో ఉన్న సింగరేణి ఉద్యోగుల, వారి కుటుంభ సభ్యులతో పాటు పరిసర ప్రాంతవాసుల ఆరోగ్య సౌకర్యార్థం ఆయుర్వేద వైద్య శిభిరాలను నిర్వహిస్తున్నది. “మాత రిసర్చ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఆయుర్వేద” హైదారాబాద్ వారి సౌజన్యం తో కార్పొరేట్ ఏరియాలో ఉచిత ఆయుర్వేద శిభిరాన్ని తేదీ. 23.10.2024, బుధవారము మధ్యాహ్నం 3.00 గంటల నుండి సాయంత్రం 6.00 గంటల వరకు కొత్తగూడెం సిఈఆర్ నందు నిర్వహించబడునని జిఎం (పర్సనల్) వెల్ఫేర్, ఆర్సి పి.సామ్యూల్ సుధాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్ కు చెందిన డా. విశ్వనాధ మహర్షి (ఫోన్ నెం: 9849574706) చే ఈ ఉచిత ఆయుర్వేద మెడికల్ క్యాంప్ నిర్వహించబడునని, డాక్టర్ గారు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి తగిన ఆయుర్వేద మందులను ఎటువంటి లాభాపేక్ష లేకుండా తగు మూల్యంతో ఇవ్వటం జరుగుతుంది అని తెలియజేశారు. డెంగ్యూ, వైరల్ ఫీవర్, బిపి, మధుమేహం, చర్మ వ్యాధులు, క్యాన్సర్, ఎయిడ్స్, మరియు దీర్ఘకాలిక వ్యాధులన్నింటి నుండి ఎలా కాపాడుకోవాలో మరియు పాటించవలసిన పద్దతులు, సూచనలు, సలహాలు ఇవ్వనున్నారని తెలియజేసారు. కావున కొత్తగూడెం మరియు పరిసర ప్రాంత ప్రజలు, కార్మికులు వారి కుటుంబ సభ్యులు ఈ ఉచిత ఆయుర్వేద శిబిరం లో పాల్గొని ఈ అవకాశాన్ని వినియోగించు కొనవలసినది జిఎం (పర్సనల్) వెల్ఫేర్, ఆర్సి పి.సామ్యూల్ సుధాకర్ కోరారు.